# 217

“నేను మీకాజ్ఞాపించు..... వినిన యెడల దీవెన” ద్వితీయ 11:27

పల్లవి:అద్భుత దీవెనలు ప్రభువా కుమ్మరించితివి
నీదు ప్రేమ అపారము ప్రభువా మాపై జూపితివి

1. మానవుని చేసినావు నీ స్వంత రూపమునకు
నీ కిష్టులముగా బ్రతికి దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥

2. నూతన జన్మవలన ఆశీర్వాదములు దొరికె
శాపమును దూరపరచి సర్వంబు క్రొత్త జేసె॥అద్భుత॥

3. లోకము నుండి వేరై సిలువను మోయవలెను
అప్పుడే ప్రభు దీవించు స్వాస్థ్యమును గొంతుమెంతో॥అద్భుత॥

4. తన సుతులుగాను మెలిగి తన చిత్తమందు నిలిచి
జీవ జలమును పొంది దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥

5. ఆత్మీయముగ నడిచి శరీర క్రియలను విడిచి
ఆయన స్వరము వినుచు దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥

6. ఆశీర్వాదముల కొరకు పిలువబడియున్న మనము
ఆజ్ఞలను నెరవేర్చినచో దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥